# ఇన్‌కాయిస్‌తో ఏయూ ఒప్పందం

ఆంధ్ర విశ్వ విద్యాలయం, న్యూస్ టుడే: హైదరాబాద్‌కు చెందిన జాతీయ సాగర సమాచార సేవా కేంద్రం (ఇన్‌కాయిస్)తో ఏయూ పరస్పర ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. సోమవారం వర్సిటీ ఇసీ హాలులో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ మేరకు ఒప్పంద పత్రాలపై ఇరు సంస్థల అధికారులు సంతకాలు చేశారు. శాటిలైట్ సమాచారాన్ని సాగర పరిశోధనకు ఇరు సంస్థలు వాడేందుకు వీలుగా ఈ ఎంవోయూ జరిగింది. ఇందులో భాగంగా ఇన్‌కాయిస్ సంస్థ ఏయూలోని బంగాళాఖాత అధ్యయన కేంద్రంతో కలిసి పనిచేయనుంది.

★ ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎల్.వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ శాస్త్ర అంశాలతో పాటు సామాజిక సేవా బాధ్యతల్లో భాగంగా ఏయూ ఈ ఒప్పందాలను కుదుర్చుకునేందుకు ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

★ మహా విశాఖ నగర మేయర్ పి.జనార్దనరావు మాట్లాడుతూ మత్స్య సంపద పరిరక్షణకు, సంబంధిత అధ్యయనాలకు ఇరుసంస్థలు కృషి చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంవోయూపై ఏయూ రిజిస్ట్రార్ పి.విజయప్రకాశ్, ఇన్‌కాయిస్ సంచాలకుడు డాక్టర్ శైలేష్ నాయక్‌లు సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు.

★ వర్సిటీ పాలక మండలి సభ్యులు ఐ.మురళీకృష్ణ, బి.గంగారావు, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపల్స్ జె.వి.ప్రభాకరరావు, పి.వీర్రాజు, వై.సత్యనారాయణ, పలువురు ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న వర్సిటీ రిజిస్ట్రార్ పి.విజయప్రకాశ్, ఇన్‌కాయిస్ డైరెక్టర్ శైలేష్ నాయక్. చిత్రంలో వీసీ ఆచార్య ఎల్.వేణుగోపాలరెడ్డి, మేయర్ పి.జనార్దనరావు తదితరులు